‘పది’ ఫలితాల్లో ప్రభుత్వ విద్యార్థుల సత్తా


హుజూరాబాద్: సీహెచ్ వర్షిత


జమ్మికుంట: నూరిన్, స్పందన


వీణవంక: నిఖిత


మానకొండూర్: చందన, రిషిక


గన్నేరువరం: ఆర్ శ్రీజ, కె. వందన


సైదాపూర్: వినీత్‌కుమార్, సాయివిజ్ఞాన్


రామడుగు: రిష్మిత, కె. హారిక


గన్నేరువరం: జంగపల్లిలో విద్యార్థులను అభినందిస్తున్న హెచ్‌ఎం శారద


మానకొండూర్‌రూరల్: అభినందిస్తున్న టీచర్లు


ఇల్లందకుంటలో ...

హుజూరాబాద్: పట్టణంతో పాటు మండల వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు పదిలో ఉత్తమ ఫలితాలు సాధించాయి. ప్రైవేట్ పాఠశాల నుంచి విద్యార్థులు 341 మంది హాజరుకాగా 339 మంది ఉత్తీర్ణత సాధించారు. ప్రభుత్వ పాఠశాలల నుంచి 243 మంది విద్యార్థులకు 227 మంది ఉత్తీర్ణులయ్యారు. చెల్పూర్ ఉన్నత పాఠశాల విద్యార్థినులు సీహెచ్ వర్షిత, ఎస్. చందన 547, 543 మార్కులతో ప్రథమ, ద్వితీయ స్థానంలో నిలవగా ఎంఈవో భూపతి శ్రీనివాస్ అభినందించారు.

ఇల్లందకుంట: ఇల్లందకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి ఓ.గణేష్ 524 మార్కులతో మండలంలో ప్రథమస్థానంలో నిలిచాడు. సిరిసేడు పాఠశాల నవ్యశ్రీ 516 మార్కులు సాధించింది.

వీణవంక: చల్లూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. నిఖిత 562 మార్కులతో మండల్ టాపర్‌గా, సాయిబాబా 541మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచాడు. మండల వ్యాప్తంగా 309 మందికి 305 మంది ఉత్తీర్ణత సాధించారు. విద్యార్థులను ఎంఈవో శోభారాణి, చల్లూరు హెచ్‌ఎం సంపత్‌కుమార్, ఉపాధ్యాయులు నాగిరెడ్డి అభినందించారు.

జమ్మికుంట: మున్సిపల్ పరిధి మైనార్టీ రెసిడెన్సియల్ విద్యార్థిని సుమయా నూరిన్ 561మార్కులు, కోరపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని గిరవేణ స్పందన 557 మార్కులతో మండలస్థాయిలో రెండో స్థానం సాధించారు. మున్సిపల్, మండల పరిధిలో 361 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 346 మంది ఉత్తీర్ణత సాధించారని ఎంఈవో హేమలత తెలిపారు.

మానకొండూర్: మండల కేంద్రంలోని జ్యోతిబాపూలే స్కూల్ విద్యార్థిని సింగిరెడ్డి చందన 580 మార్కులతో రాష్ట్ర స్థాయి ర్యాంకు సాధించగా 53 మంది ఐదువందలకుపైగా మార్కులు సాధించారని పాఠశాల ప్రిన్సిపాల్ తెలిపారు. పోచంపల్లి మోడల్ స్కూల్ ఎం. రిషిక 575 సాధించింది.

మానకొండూర్‌రూరల్: మండలంలోని శ్రీనివాస్‌నగర్ కేజీబీవీ విద్యార్థులు 28 మంది ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించినట్లు స్పెషల్ ఆఫీసర్ స్వప్న తెలిపారు. 514 మార్కులు సాధించిన బి.సన్నిహితను, ఇతర విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు.

సైదాపూర్: మండలంలో మొత్తం 312 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 310 మంది ఉత్తీర్ణులయ్యారు. మండల టాపర్లు బీసీగురుకుల పాఠశాల విద్యార్థులు వినీత్‌కుమార్ 570, సాయి విజ్ఞాన్ 570 మార్కులు సాధించారు.

చిగురుమామిడి: మండలంలో 255 మంది హాజరుకాగా 254 మంది ఉత్తీర్ణులయ్యారరు. చిన్నముల్కనూర్‌కు చెందిన జి.సాత్విక 566 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచింది. పలువురు విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించగా మండల విద్యాధికారి వి పావని హర్షం వ్యక్తం చేశారు.

శంకరపట్నం: మండలంలోని ఏడు ప్రభుత్వ పాఠశాలలు వందశాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈవో లక్ష్మీనారాయణ తెలిపారు. మోడల్ స్కూల్ విద్యార్థిని పూజిత 549 మార్కులతో మండల టాపర్‌గా నిలిచింది. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను తహసీల్దార్‌భాస్కర్ అభినందించారు.

గన్నేరువరం: గన్నేరువరం, జంగపల్లి పాఠశాలలు వంద శాతం ఉత్తీర్ణ సాధించినట్లు మండల విద్యాధికారి రామయ్య తెలిపారు. గన్నేరువరం స్కూల్ కె వందన 543, పి అభినయ 540, జంగపల్లి స్కూల్ ఆర్ శ్రీజ 557 మార్కులు సాధించారని, అలాగే ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు వందశాతం ఫలితాలు సాధించాయన్నారు.

రామడుగు: మండలంలో 99.2 శాతం ఉత్తీర్ణత సాధించినట్టు ఎంఈవో వేణుకుమార్ తెలిపారు. మెడల్ స్కూల్ విద్యార్థులు రిష్మిత 563, హారిక 550 మార్కులు సాధించారని ప్రిన్సిపాల్ మనోజ్‌కుమార్ తెలిపారు. కేజీబీవీ బి.లత 554 మార్కులు సాధించిందని ప్రత్యేకాధికారి కవిత తెలిపారు.

గంగాధర: మండలంలో ఒకరు మినహా మిగతా వారందరూ ఉత్తీర్ణులయినట్లు ఎంఈవో ప్రభాకర్‌రావు తెలిపారు. 456 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 455 మంది ఉత్తీర్ణులయ్యారు. మోడల్‌స్కూల్ విద్యార్థిని ఎస్.నాగలక్ష్మి 580 మార్కులు సాధించి మండలస్థాయిలో రెండోస్థానంలో నిలిచింది.

రాష్ట్రంలో కవులు, కళాకారులకు కొదవలేదు

చిగురుమామిడి: రాష్ట్రంలో కవులు, కళాకారులు, రచయితలకు కొదవలేదని, ప్రత్యేక రాష్ట్ర సాధనలో వారి పాత్ర గొప్పదని హుస్నాబాద్ వ్యవసాయమార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని గాగిరెడ్డిపల్లి గ్రామంలో పద్యం, కవిత్వం, జ్ఞాపికల ఆవిష్కరణ కార్యక్రమంలో మాట్లాడారు. కల్వల రాజశేఖర్‌రెడ్డి రాసిన పద్యాలు, కవిత్వాలు వెలకట్టలేనివని, ప్రభుత్వం కవులు, కళాకారులను ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సింగిల్‌విండో మాజీ చైర్మన్ రాంగోపాల్‌రెడ్డి, గ్రామ ప్రత్యేకాధికారి ఖాజమొయినొద్దీన్, మాజీ జెడ్పీటీసీ స్వామి, మాజీ సర్పంచులు, మాజీ ఉప సర్పంచ్‌లు , తదితరులు పాల్గొన్నారు.

వెదిరలో పోచమ్మ బోనాలు


బోనాలతో వెళ్తున్న మహిళలు

రామడుగు: మండలంలోని వెదిర గ్రామంలో బుధవారం పోచమ్మ బోనాలు గొల్ల, కుర్మ కులస్థులు వైభవంగా నిర్వహించారు. మల్లన్న స్వామి ఉత్సవాల్లో భాగంగా ముందుగా ఇంటింటి నుంచి మహిళలు నెత్తిన బోనాలతో ప్రధాన వీధులుగా ఆలయం వరకు చేరుకొని బైండ్ల పూజారుల సమక్షంలో ప్రత్యేక పూజలు, మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం అమ్మవారికి నైవేద్యం సమర్పించారు.

బీరప్ప గుడి నిర్మాణానికి భూమిపూజ

సైదాపూర్: మండలంలోని ఎలబోతారంలో బీరప్ప స్వామి గుడి నిర్మాణానికి కురుమ, యాదవ కుల సంఘం నాయకులు బుధవారం భూమిపూజ చేశారు. సుమారు నలభై ఏళ్ల క్రితం అప్పటి పరిస్థితులకు అనుగుణంగా గుడి నిర్మించుకొని బీరప్పను కొలిచారు. అప్పటి నుంచి పండగ చేయకపోవడంతో ఈ ఏడాది నూతనంగా గుడి నిర్మించి పండుగ చేయడానికి యాదవులు సిద్ధమయ్యారు. కార్యక్రమంలో స్వామి, తిరుపతి, రవిందర్, మల్లేష్, సురేష్, మహేష్, రాజయ్య, వేణుమాదవ్, ప్రవీణ్, రవి, లింగయ్య, శ్రీనివాస్, మ్యాకల రవిందర్, మ్యాకల ముకుందరెడ్డి, చొప్పరి ధర్మయ్యలు పాల్గొన్నారు.

అధికారులు స్పందించడం లేదని ఆమరణ నిరాహార దీక్ష



ఆమరణ నిరాహార దీక్షలో శ్రీకాంత్, తదితరులు

జమ్మికుంట: శ్మశానవాటిక రోడ్డును ఓ ఫంక్షన్ హాల్ యాజమాని కబ్జా చేసినట్టు రెవెన్యూ అధికారులు విచారణలో తేలిందని, అయినా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని సిలువేరు శ్రీకాంత్ అనే సామాజిక కార్యకర్త తహసీల్దార్ కార్యాలయం ఎదుట బుధవారం ఆమరణ నిరాహార దీక్ష చేపట్టాడు. మున్సిపల్ పరిధి 8వ వార్డులో శ్మాశన వాటిక రోడ్డును ఎంపీఆర్ గార్డెన్ సమీపంలో కబ్జా చేసి రోడ్డు లేకుండా నిర్మాణాలు చేపట్టాడని తెలిపాడు. తహసీల్దార్ రమేష్‌బాబు, టౌన్ సీఐ రవి దీక్ష స్థలానికి చేరుకొని కబ్జా విషయం రెండు రోజుల్లో పరిష్కరిస్తామని హామీ ఇచ్చి ఆమరణ దీక్ష విరమింపజేశారు. నిర్ణీత సమయంలో అధికారులు చర్యలు తీసుకోకపోతే కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆమరణ దీక్ష చేపడతానన్నాడు. దీక్షకు సామాజిక కార్యకర్త షేక్ సాబిర్‌అలీ, పొడేటి రామస్వామి, కొండ్లె పాపయ్య, మంద సాంబయ్య, పరిమెల కిషోర్ పలువురు సంఘీభావం తెలిపారు.

క్లుప్తంగా

అర్హులకే కేటాయించాలి


వినతిపత్రం అందజేస్తున్న శ్రీరామ్‌శ్యామ్

జమ్మికుంట: అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలని బీజేపీ నాయకుడు, మాజీ జెడ్పీటీసీ శ్రీరామ్‌శ్యామ్ అన్నారు. బుధవారం హుజూరాబాద్ ఆర్డీవో రమేష్‌బాబుకు వినతిపత్రం అందజేశారు. రాజకీయాలకు అతీతంగా నిరుపేద కుటుంబాలకే ఇళ్లు మంజూరు చేయాలన్నారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం హుజూరాబాద్ నియోజకవర్గంలో డబుల్ బెడ్‌రూం ఇళ్లు నిర్మించినప్పటికి పంపిణీ చేయలేదని, నిరుపయోగంగా ఉన్న ఇళ్లను పేదలకు కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు యాంశని శశిధర్, రాజమౌళి, రాజు పాల్గొన్నారు.

పశువైద్యశిబిరం


టీకాలు వేస్తున్న పశువైద్యాధికారి

గన్నేరువరం: మండలంలోని గునుకులకొండాపూర్‌లో బుధవారం పశువైద్యశిబిరం నిర్వహించారు. పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేశామని పశువైద్యాధికారి సురేందర్ తెలిపారు. రైతులు పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డెయిరీ చైర్మన్ జాగిరి శ్రీనివాస్‌గౌడ్, ఎల్ఎస్ఏ విజయభాస్కర్, వెటర్నరీ అసిస్టెంట్ దేవరాజ్, గ్రామస్తులు న్యాలపట్ల శంకర్‌గౌడ్, ఆంజనేయులు, శ్రీనివాస్, లింగంపల్లి కృష్ణ పాల్గొన్నారు.

వరిపొలం దగ్ధం



శంకరపట్నం: మండలంలోని చింతగుట్టలో బుధవారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో సుమారు ఎకరం వరిపొలం దగ్ధమైనట్లు గ్రామస్తులు తెలిపారు. గ్రామానికి చెందిన ఆడెపు కొంరయ్య వరిపంట కొంత కోయగానే కోసిన వరిగడ్డిపై విద్యుత్ తీగల నుంచి నిప్పురవ్వలు పడి మంటలు వ్యాపించాయి. హుటాహుటినా ఘటనా స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకురాగా అప్పటికే సుమారు ఎకరం పొలం కాలిపోయింది. దీంతో రైతు బోరున విలపించాడు.


హుజూరాబాద్: బసవేశ్వర చిత్రపటానికి నివాళులర్పిస్తున్న అధికారులు

బసవేశ్వర జయంతి

హుజూరాబాద్: పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం బసవేశ్వర జయంతి కార్యక్రమం చెల్పూర్, పోతిరెడ్డి పేట గ్రామాలకు చెందిన వీరశైవ లింగాయత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. తహసీల్దార్ కె. కనకయ్య బసవేశ్వర చిత్రపటానికి పూలమాలలు వేశారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్, ఆర్ఐ రంజిత్ రెడ్డి, సిబ్బంది భాస్కర్, వీరశైవ లింగాయత్, కుల బాంధవులు బుట్ట గణపతి, అద్దునూరి రవీందర్, అద్దునూరి శివయ్య, అద్దునూరి జగదీష్, అద్దునూరి దేవేందర్, కుదిరే నాగరాజు, కొండూరి ఈశ్వరయ్య, పెనాల మొండయ్య, గుడ్డం రాజయ్య ఉన్నారు.

ఇల్లందకుంట: మండలకేంద్రంలో బసవేశ్వర జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు .అనంతరం పలువురు మాట్లాడుతూ..వందల ఏళ్ల క్రితమే సమాజంలో కుల, వర్ణ, లింగబేధాలు లేవని అందరూ సమానమేనని చాటి చెప్పిన ప్రముఖుడు బసవేశ్వరుడని అన్నారు. కార్యక్రమంలో రమేశ్, శంకరయ్య, సంపత్, రవి,రాజయ్య, గోశెట్టి సోమశేఖర్, సంతోష్, రాజు, రమేష్, శ్రీధర్, సంతోష్, సుదర్శన్, ఉమేశ్ తదితరులున్నారు.

మత్తుపదార్థాలకు బానిసైతే భవిష్యత్ నాశనం

సైదాపూర్: మండలంలోని ఐకేపీ కార్యాలయంలో డ్రగ్స్ వ్యతిరేక పోరుయాత్రలో భాగంగా బుధవారం సంసిద్ధతా సమావేశం నిర్వహించారు. డ్రగ్స్ నిర్మూలనకు అన్నిరకాల చర్యలను తీసుకుంటున్నామని ఎస్ఐ తిరుపతి తెలిపారు. తల్లిదండ్రుల కలలను సకారం చేయడానికి యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. మత్తుపదార్థాలకు బానిసై భవిష్యత్ నాశనం చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మాదకద్రవ్యాలతో పెడదారి పట్టొద్దని, మంచి సమాజ నిర్మాణం యువతతోనే సాధ్యమవుతుందన్నారు. హుస్నాబాద్ జేఏసీ చైర్మన్ లక్ష్మారెడ్డి, కోఆర్డినేటర్ సారయ్య, ప్రకాష్, శ్రీనివాస్, ఇన్‌చార్జ్ తహసీల్దార్ నాగర్జున, ఏపీఎం కుమారస్వామి, జంపయ్య, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు రజిత, మహిళలు పాల్గొన్నారు.

జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపిక

హుజూరాబాద్: మండలంలోని తుమ్మనపల్లి కి చెందిన యువతి బత్తుల మానస జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపికైంది. కాకతీయ యూనివర్సిటీలో ఎల్ఎల్‌బీ పూర్తి చేసింది. ఇటీవల నిర్వహించిన రాత పరీక్షలో జూనియర్ సివిల్ జడ్జి పోస్టుకు ఎంపికైంది. గ్రామస్తులు, విద్యావంతులు హర్షం వ్యక్తం చేశారు.

ఎంపీవోకు వీడ్కోలు

గంగాధర: మండల పరిషత్ అధికారిగా పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన డి.జనార్దన్‌రెడ్డికి బుధవారం ఘనంగా వీడ్కోలు పలికారు. మండలంలోని మధురానగర్ చౌరస్తాలో సన్మాన సమావేశం నిర్వహించారు.

పర్వీస్ సేవలు స్ఫూర్తిదాయకం

హుజూరాబాద్: ఉమెన్ మజ్దారు పర్వీన్ సేవలు తోటి ఉద్యోగులకు స్ఫూర్తిదాయకమని నీటిపారుదలశాఖ ఈఈ శశిభూషణ్ అన్నారు. పర్వీన్ ఉద్యోగ విరమణ కార్యక్రమం బుధవారం కేసీ క్యాంపులోని నీటిపారుదలశాఖ కార్యాలయ ఆవరణలో నిర్వహించారు.

డ్రోన్ల వినియోగంపై సెమినార్

హుజూరాబాద్: భవన నిర్మాణ రంగంలో డ్రోన్లను వినియోగిస్తున్నారని వరంగల్ కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఏ. సుజిత్ రెడ్డి అన్నారు. సింగాపూర్ కిట్స్ కళాశాలలో బుధవారం కాలేజీ డైరెక్టర్ కె. శంకర్ అధ్యక్షతన డ్రోన్‌ల వినియోగంపై నిర్వహించిన సెమినార్‌లో మాట్లాడారు. విద్యార్థులు కొత్త సాంకేతిక పరిజ్ఞానం అధ్యయనం, ప్రాజెక్టు వర్క్‌లు చేయాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. ఈశ్వరయ్య, విభాగాపతి డాక్టర్ అనిల్, అధ్యాపకులు, విద్యార్థులు ఉన్నారు.

ఘనంగా కల్చరల్ డే



డ్యాన్స్ చేస్తున్న విద్యార్థినులు

జమ్మికుంట: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో బుధవారం కల్చరల్ డే ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపల్ డా.రమేశ్ మాట్లాడుతూ.. విద్యార్థులు ఇష్టంతో చదువుతూ అనుకున్న లక్ష్యాలు సాధించాలన్నారు. డిగ్రీ, పీజీ పూర్తిచేసిన విద్యార్థులు ఉద్యోగ, పోటీ పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ఓదెల్‌కుమార్, అధ్యాపకులు రాజేంద్రం, గణేష్, శ్యామల, మాధవి, కిరణ్, ఉమాకిరణ్, రాజుకుమార్, మమత, రవి, ఎల్.రవీందర్, శ్రీనివాస్‌రెడ్డి, సుష్మ, రవిప్రకాశ్‌రావు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

‘పది’లో ప్రైవేట్ విద్యార్థుల ప్రతిభ


విజయకేతనం చూపిస్తున్న అల్ఫోర్స్ చైర్మన్ నరేందర్‌రెడ్డి, విద్యార్థులు



స్టేట్ ర్యాంకు సాధించిన విద్యార్థిని అభినందిస్తున్న ట్రినిటి చైర్మన్ మనోహర్‌రెడ్డి


విద్యార్థులను అభినందిస్తున్న పారమిత చైర్మన్ ప్రసాదరావు


విద్యార్థులను అభినందిస్తున్న సిద్ధార్థ పాఠశాలల చైర్మన్ శ్రీపాల్‌రెడ్డి


విద్యార్థులను అభినందిస్తున్న మానేరు విద్యాసంస్థల చైర్మన్ అనంతరెడ్డి, డైరెక్టర్ సునీతారెడ్డి


అభినందిస్తున్న బ్లూబెల్స్ కరస్పాండెంట్ సునీతమనోహర్‌రెడ్డి


అభినందిస్తున్న భగవతి చైర్మన్ రమణారావు తదితరులు


విద్యార్థులను అభినందిస్తున్న జాన్సన్, కోరా యాజమాన్యం


విద్యార్థులతో జోనల్ ఇన్‌చార్జీలు తిరుపతి, శశిధర్


అభినందిస్తున్న వాణినికేతన్ డైరెక్టర్ రేణుక



అభినందిస్తున్న సాధన స్కూల్ చైర్మన్ శ్రీనివాస్‌రావు


వసంత్‌వ్యాలీ యాజమాన్యం


దిఆక్స్ ఫర్డ్ కరస్పాండెంట్ లింగయ్య

కరీంనగర్/సప్తగిరికాలనీ/కొత్తపల్లి/తిమ్మాపూర్: పదో తరగతి ఫలితాల్లో జిల్లాలోని ఆయా ప్రైవేట్ విద్యాసంస్థల విద్యార్థులు ప్రతిభచాటారు. వీరిని యాజమాన్యాలు, ఉపాధ్యాయులు అభినందించారు.

- అల్ఫోర్స్ విద్యాసంస్థల విద్యార్థులు బి.సాత్విక్ 589, ఎ.విష్ణుప్రియ, శివరాణి 588, కె.ఐశ్వర్య 587, ఎస్.సాత్విక్, ఎ.అన్విత్ 586 ఇలా వందలాది మంది విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. 1,140 మంది విద్యార్థులకు 861 మంది 500 పైగా, 110 మంది 570, 341 మంది 550 మార్కులకుపై మార్కులు సాధించారు. ప్రతిభచాటిన విద్యార్థులను చైర్మన్ నరేందర్‌రెడ్డి అభినందించారు.
- ట్రినిటి విద్యార్థులు బి.కార్తీక్ 592, శివసాయి కృషిత 591 మార్కులు సాధించారు. 500 మార్కులకుపైగా మరో 260 మంది సాధించి విజయకేతనం ఎగురవేశారు.
- ఎస్ఆర్ విద్యాసంస్థల్లో డి.దీక్షిత్‌రెడ్డి 586, మనస్విని 585, సిరిచందన 582, జి.మనోజ్ 581, మరో 200 మంది విద్యార్థులు 500 మార్కులకుపైగా సాధించి విజయబావుటా ఎగురవేశారు. విద్యార్థులను చైర్మన్ వరదారెడ్డి, డైరెక్టర్ సంతోష్‌రెడ్డి, జోనల్ ఇన్‌చార్జీలు నేదురు తిరుపతి, శశిధర్ అభినందించారు.
- సిద్ధార్థ పాఠశాలకు చెందిన 109 మంది విద్యార్థులు 550కుపైగా మార్కులు, 179 మంది 500కు పైగా మార్కులు సాధించారని విద్యాసంస్థల అధినేత దాసరి శ్రీపాల్‌రెడ్డి తెలిపారు.
- పారమితలో ఆర్.సాయిశ్వర్ 577, జి.సాన్విత్ రెడ్డి 573, ఉమ్మెంతుల మనస్విని 570, అగస్త్యా మహావీర 570 మార్కులు సాధించారు. 550 మార్కులకుపైగా 39 మంది, 500 మార్కులకు పైగా 131 మంది సాధించారు.
- మానేరు విద్యార్థులు లాస్య ప్రియ 576 మార్కులు సాధించి టాపర్‌గా నిలిచింది. విష్ణు శ్రీ 575, జి.ప్రజ్ఞ 574, మహిత, నందిత 566 మార్కులు, 46 మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించారు.
- వాణినికేతన్ విద్యార్థులు ప్రణీత్ కుమార్ 571 మార్కులు సాధించగా 21 మంది 540 పైగా, 44 మంది 500 మార్కులకుపైగా సాధించినట్లు విద్యాసంస్థల డైరెక్టర్ రేణుక తెలిపారు.
- భగవతి, ఆర్విన్‌ట్రీ పాఠశాలల విద్యార్థులు హెచ్.మనస్వితశ్రీ 578, వి.సుశ్రుత్ 577, కె.వైష్ణవి 575, ఎం.సాయి అక్షయరెడ్డి 574, జి.రవిచంద్ర 573, ఎ.చరణ్ 572 మార్కులు సాధించారు. విద్యార్థులను చైర్మన్ బి.రమణారావు, డైరెక్టర్ విజయలక్ష్మి అభినందించారు.
- రాంనగర్ దిఆక్స్ ఫర్డ్ పాఠశాల విద్యార్థులు ఎస్.వెంకటేశ్ 581, ఏడుగురు 550కు పైగా మార్కులు సాధించారని కరస్పాండెంట్ ఉప్పు లింగయ్య తెలిపారు.
- హనుమాన్‌నగర్ బ్లూబెల్స్ విద్యార్థులు కె.స్మరణి 575, జి. శ్రావ్య 574, పి.నిశ్విక 572, డి.శ్రీనిధి 567, కె. శ్రీనిధి 555, వి.బిందులహరి 552, కె.హర్షవర్ధన్ 551, ఎం.భవిత్ 546, కె.హరిణి 546, కె.అక్షిత 544 మార్కులు సాధించినట్లు కరస్పాండెంట్ జంగ సునీత మనోహర్‌రెడ్డి తెలిపారు.
- స్థానిక జ్యోతినగర్‌లోని సాధన స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ విద్యార్థులు బి.సౌమ్య 566, జి.కీర్తన 560, సాయివిక్రాంత్, రిక్షిత్‌రెడ్డి, ఎన్.శ్రీచరణ్ 557 మార్కులు, 8 మంది విద్యార్థులు 550 పైగా సాధించారని చైర్మన్ సీహెచ్ శ్రీనివాస్‌రావు తెలిపారు.
- జాన్సన్ గ్లోబల్ హైస్కూల్ , కోరా పాఠశాల విద్యార్థులు కె.వినూత్న 580, ఎ.తరుణిక 572, పూజిత 572, ఎస్.శ్లోకారెడ్డి 572, బి.శ్రీవర్ష 570, శ్రీకర్ 569, టి.శౌర్యతేజ 566 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్, డైరెక్టర్ సింహాచలం హరికృష్ణ, పూట్కూరి మహిపాల్‌రెడ్డి, మేడ వెంకటవరప్రసాద్, కాంతల రాంరెడ్డి, వంగళ సంతోష్‌రెడ్డి తెలిపారు.
- హనుమాన్‌నగర్‌లోని వసంత్‌వ్యాలీ విద్యార్థులు వంగల అక్షయ 576, వెల్మరెడ్డి అక్షత్‌రెడ్డి, బండ అంకిత 567 మార్కులు సాధించారని పాఠశాల డైరెక్టర్ స్వరూపాబుచ్చిరెడ్డి తెలిపారు.

వికాస్‌రెడ్డి మృతి బాధాకరం

తిమ్మాపూర్: మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ హాస్టల్‌లో ఉంటూ కరెంట్ షాక్‌తో మృతి చెందిన విద్యార్థి హనుమాండ్ల వికాస్‌రెడ్డికి జ్యోతిష్మతి కళాశాల చైర్మన్ జువ్వాడి సాగర్‌రావు, యాజమాన్యం బుధవారం సంతాపం తెలిపింది. వికాస్‌రెడ్డి మృతి బాధాకరమన్నారు. కంప్యూటర్ సైన్స్ అండ్ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ చదువుతూ నాల్గో సంవత్సరం చెల్లించిన మొత్తం ఫీజును తల్లిదండ్రులకు చెల్లిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ సుమిత్ సాయి, ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఒకే ఈతలో రెండు దూడల జననం



గన్నేరువరం: గన్నేరువరంకు చెందిన పాడిరైతు పుల్లెల శ్రీనివాస్ పాడి ఆవు బుధవారం ఒకే ఈతలో రెండు దూడలకు జన్మనిచ్చింది. అక్షయ తృతీయ రోజున రెండు దూడలకు జన్మనివ్వడంతో రైతు సంతోషం వ్యక్తం చేశాడు.